## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



యాడికి, మే 17 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు శనివారం యాడికి ఎంపీడీవో వీర్రాజు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని దీనికోసం ప్రజలందరూ బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాడికి పంచాయతీ అధికారి అశ్వర్థమ నాయుడు, సచివాలయ కార్యదర్శులు రామ్ సతీష్, శోభారాణి, గురు రమేష్ రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, వైద్యుడు పరమేష్, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, ఏపీఎం చంద్రశేఖర్, రాంప్రసాద్ గౌడ్, అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మే 17 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో మండల కేంద్రానికి చెందిన కోన ఓబుల్ రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య కోన లక్ష్మీదేవి, కుమారుడు కోన రాజారెడ్డి, భార్య రాజేశ్వరి, మనవడు రవితేజ, మనవరాలు మానస వీరి కుటుంబము ఆశ్రమంలోని వృద్ధులకు భోజనాలు సిద్ధపరచి కుటుంబంతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ 26వ వార్షికోత్సవం



యాడికి, మే 17 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ 26వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. 26వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు స్వామి అయ్యప్ప స్వామికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, గురు స్వామి హరి స్వామి ఆధ్వర్యంలో యాడికి బిజెపి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ ప్రెసిడెంట్ నాగరాజు భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, సోమశేఖర్, పోకూరుప్రసాద్ చిట్టి స్వామి, వోడాఫోన్ నరేష్, జగదీష్, గంగవరం శ్రీధర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగా యాత్ర



అనంతపురం, మే 17 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ నుండి ఆపరేషన్ సింధూర్‌తో మన భారత ఆర్మీ శక్తి ప్రపంచానికి మరోసారి తెలిసింది. ఆపరేషన్ సింధూర్ విజయవంతగా నిర్వచించిన సందర్భముగా మన త్రివిధ దళాలకు మద్దతుగా నిర్వహించిన తిరంగా యాత్రలో పాల్గొనడం గర్వంగా ఉంది.
ఆర్ట్స్ కాలేజ్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు జాతీయ జెండాను ఎత్తిపట్టుకుని విజయగర్జనతో ర్యాలీలో నడిచాం. ఈ తిరంగా యాత్రలో మంత్రులు పయ్యావుల కేశవ్ గారు, సత్యకుమార్ గారు, ఎమ్మెల్యేలు శ్రావణి గారు, దగ్గుబాటి ప్రసాద్ గారు పల్లె సింధూరా రెడ్డి గారు, ఎంఎస్ రాజు గారు, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారు, జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ గారు, ఎస్పీ జగదీష్ గారు పాల్గొన్నారు.
పహల్గాం లాంటి దుఃఖకర సంఘటనలు మళ్లీ జరిగితే... భారత సైన్యం "ఆపరేషన్ సింధూర్" లాంటి సమర్థ చర్యలతో శత్రువుకు బదులు చెప్తుంది.
మన రక్షణ దళాల శౌర్యానికి, త్యాగానికి శత శత నమస్సులు.

## గవర్నర్ ని కలిసి పుష్పపుచం అందజేసిన శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మే 17 (అనంత ప్రభ)
అనంతపురం జెఎన్ టియు 14 స్నాతకోత్సవానికి ఛాన్సర్ హోదాలో హాజరయ్యేందుకు అనంతపురం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు అబ్దుల్ నజీర్ జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ కలిసి ఆర్ అండ్ బి అతిథి గృహం నందు మర్యాదపూర్వకంగా గవర్నర్ కలిసి పుష్పపుచం అందజేసిన శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

## శారీరక, మానసిక ఆరోగ్యానికి మహత్తర సాధనం యోగాభ్యాసం





యాడికి, మే 17 (అనంత ప్రభ)
ఆరోగ్యం, ఆయుషు, ఆనందం ఇవి జీవితంలో అందరూ పొందవలసినవి, శారీరక మానసిక ఆరోగ్యానికి మహత్తర సాధనం యోగాభ్యాసం యోగ శిక్షణ ద్వారా శారీరక మానసిక ఒత్తిడిని తొలగించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని శ్రీ నిర్మలానందగిరి స్వామీజీ తెలిపారు. యాడికి మండల కేంద్రంలోని శ్రీ గౌరీ సమేత నాగలింగేశ్వర స్వామి దేవస్థానం నందు (మేరిగిరిబావి) ప్రాణాయామ ధ్యాన శిక్షణా శిబిరాన్ని యోగ విశారద శ్రీ నిర్మలానందగిరి స్వామీజీ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్నామని యోగా గురువు గరిడీ శివన్న, మల్లేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా శివన్న మరియు మల్లేశ్వర్ మాట్లాడుతూ వైద్యులకు లొంగని ఎన్నో దీర్ఘకాలిక శారీరక మానసిక వ్యాధులైన బిపి, షుగర్, గ్యాస్ ట్రబుల్, ఊబకాయం మొదలైన వ్యాధులను ఈ యోగాభ్యాసం ద్వారా శాశ్వతంగా నివారించుకొనవచ్చని, అంతేకాక రోగ నిరోధక శక్తిని యోగా ద్వారా పెంపొందించుకొని భవిష్యత్తు కాలంలో కాలుష్యాల వలన వచ్చే వ్యాధులను కూడా రాకుండా మనం రక్షించుకొనవచ్చని తెలిపారు. ఈ శిక్షణ తరగతులను శ్రీ నిర్మలానందగిరి స్వామీజీ గారిచే ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తామని, కావున ప్రతి ఒక్కరూ ఈ శిక్షణా తరగతులు ఉపయోగించుకోవాలని తెలుపుతూ, మాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న విశాలాక్షి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీ గుండా నారాయణస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## అనంతపురము నగరంలో మార్మోగిన జాతీయ నినాదాలు...



అనంతపురం, మే 17 (అనంత ప్రభ)
జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆపరేషన్ సింధూర్.. తిరంగా యాత్రలో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టి సి వరుణ్ నాయకత్వంలో కదం తొక్కిన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు...
ఆర్ట్స్ కళాశాల నుండి క్లాక్ టవర్ మీదుగా సప్తగిరి సర్కిల్, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న జండా స్తంభం వరకు సాగిన విజయ యాత్ర...
మంత్రులు శ్రీ పయవుల కేశవ్ గారు, శ్రీ సత్య కుమార్ , ఎమ్మెల్యేలతో, బిజెపి నాయకులతో కలిసి ర్యాలీలో అహుడా చైర్మన్ శ్రీ టీ.సి.వరుణ్ , ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్
ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి మార్గదర్శకంలో.. శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో.. దేశమంతా ఒకటవుతాం.. పాక్ శత్రు మూకల పీచమనుస్తాం.. మీడియాతో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టీ.సి.వరుణ్ గారు వ్యాఖ్య...
ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, నగర, కమిటీ సభ్యులు, అధికారులు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అధిక రక్త పోటు ను నియంత్రించుకోవాలి డి యం హెచ్ ఓ. డా ఈ బి దేవి




అనంతపురం, మే 17 (అనంత ప్రభ)
ప్రపంచ అధిక రక్తపోటు అవగాహన దినోత్సవం పురస్కరించుకొని శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఈ బి దేవి జెండా ఊపి ర్యాలీ నీ ప్రారంభించారు .
స్థానిక డి. ఎం %ఉ% హెచ్ ఓ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ తెలుగు తల్లి విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషిని నిశ్శబ్దంగా దెబ్బతీసేది అధిక రక్త పోటీ అని తెలియజేశారు. అధిక రక్తపోటును సైలెంట్ కిల్లర్ గా మనిషి జీవితాన్ని దెబ్బ తీస్తుందని . ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా చెకప్ లు రక్తపోటు స్క్రీనింగ్ చాలా ముఖ్యమైనవనీ బాగానే ఉన్నామని భావించి చెకప్ లను విస్మరిస్తే ఒక్కోసారి తీవ్రమైన అనారోగ్య పరిస్థితిలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలియజేశారు.
ఆ సంక్రమిత నివారణ వ్యాధుల నోడల్ అధికారి డా జి. నారాయణస్వామి మాట్లాడుతూ అధిక రక్తపోటు కారణంగా గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుందని తెలియజేశారు. హై బీపీ సమస్యలను లైట్ తీసుకోకూడదనీ అధిక రక్తపోటుకు చికిత్స లేదు ఇది దీర్ఘకాలిక వ్యాధి సరైన ఆహారం ఆరోగ్యకరమైన జీవనశైలి తగిన మందుల సహాయంతో హై బీపీ సమస్యను తగ్గించుకోవచ్చు అధిక రక్తపోటు నెమ్మదిగా శరీరాన్ని దెబ్బతీ-స్తుంది. రక్తపోటు పెరగడం వల్ల మెదడులోని నరాలపై ఒత్తిడి పెరుగుతుంది దీనివల్ల తలనొప్పి వస్తుంది. ముఖ్యంగా ఉదయం పూట అది అధిక రక్త పోటుకు సంకేతం కావచ్చు. శరీరంలో బీపీ పెరిగితే సాధారణం కంటే గుండె ఎక్కువగా పని చేస్తుంది దీని వల్ల శ్వాస ఆడక పోవడం జరుగుతుంది. ఆహారంలో ఉప్పు తగ్గించుకోవడం సంతృప్త కొవ్వులు తక్కువగా ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవాలి. శారీరక శ్రమ తగినంత హైడ్రేషన్, ఒత్తిడి తగ్గించుకోవడం ధూమ-పానం మద్యపానం మానేయడం వంటివి చేయాలి.
ఈ మార్పులు సాధారణ రక్తపోటు ట్రాకింగ్ తో కలిపి ప్రాణాంతక ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించ గలవని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆ సంక్రమిత వ్యాధుల నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి. డి. ఐ. ఓ. డాక్టర్ యుగంధర్, లెప్రసీ మరియు ఎయిడ్స్ అధికారి డా అనుపమ జేమ్స్ ,మలేరియా అధికారి ఓబులు, ఎ ఓ గిరిజ మనోహర్ , డెమో త్యాగరాజ్ , ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్ ,ఎన్ హెచ్ యం కిషోర్ కుమార్ ఫణి ,డిస్టిక్ ఫ్లోరోసిస్ కాన్సల్టెంట్ ఆంజనేయులు, జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్. బి. శ్రీరాములు, ప్రేమ్ బాబు, కిషోర్, శశి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్లాండ్ వైఎస్ఆర్సిపి గ్లోబల్ కనెక్ట్ సమావేశం విజయవంతం




శింగనమల, మే 17 (అనంత ప్రభ)
వైఎస్ఆర్సిపి ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నేడు ఆక్లాండ్ లో గ్లోబల్ కనెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్రులు హాజరై తమ మద్దతును తెలిపారు.
ఈ సందర్భంగా ఆలూరు మాట్లాడుతూ జగనన్న పాలన అంటే మాటలు కాదు ం సంక్షేమం, అభివృద్ధి, నిజాయితీ కలసిన ప్రజా పాలన అన్నారు.
జగనన్న పరిపాలన గణాంకాలతో ధృవీకరించబడిన అభివృద్ధి

సాంబశివారెడ్డి ప్రసంగంలో స్పష్టంగా వివరించారు
పాలనా రంగంలో:
- 15,004 గ్రామ/వార్డ్ సచివాలయాలు
- 2.6 లక్షల వాలంటీర్లు సేవల్లో
- స్పందన ద్వారా లక్షలమంది సమస్యలు పరిష్కారం


ఆరోగ్య రంగం:
- 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు
- ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ
- ఆరోగ్యశ్రీ పరిధి 3,000ం చికిత్సలకుపైకి విస్తరణ
- 10,000 వైఎస్ఆర్ ఆరోగ్య క్లినిక్స్

విద్యా రంగం:
- నాడు-నేడు ద్వారా 50,000ం పా-ఠశాలలు ఆధునీకరణ
- ట్యాబ్‌లు, బైజూస్ కంటెంట్, టి ఓ ఇఎఫ్ఎల్, సిబి ఎస్ సి సిలబస్
- అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా లక్షల మందికి మద్దతు

ఆర్థికాభివృద్ధి:
- ₹13 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు
- ₹4.47 లక్షల కోట్ల డిబిటి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి
- 6.16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 28.89 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు
- జి ఎస్ డిపి వృద్ధిరేటు ం 11.43% (దేశంలో చ1)

ఆధారాలు:
ఈ అభివృద్ధికి ఆధారంగా కాగ్ నివేదికలు, కేంద్ర గణాంకాలు ఉన్నాయి. ప్రచారం కాదు ప్రమాణాలు, పని ఫలితాలు.
విపక్షాల అబద్ధ ప్రచారం పై స్పందిస్తూ లిక్కర్ కేసు నకిలీ రాజకీయ కుట్ర, టిడిపి జె ఎస్ పి కూటమి ం తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం..... ఇవన్నీ ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేసే ప్రయత్నాలేనని అన్నారు.
ఎన్ఆర్ఐలు , సోషల్ మీడియా పాత్రపై పిలుపు
మీ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు ప్రజలకు నిజం చెప్పే ఆయుధం."
సోషల్ మీడియాలో నిజాలు చెప్తూ, పచ్చ మీడియాను ఎదుర్కొనాలి.జగనన్న నాయకత్వం ఎలా ఉ ంటుందో ప్రపంచానికి తెలియజేయాలి
నిజం మాట్లాడే గొంతులుగా, అభివృద్ధిని ప్రదర్శించే వేదికలుగా ఎన్ఆర్ఐలు ముందుకు రావాలి.
ఆక్లాండ్ మీటింగ్ చాలా ఉత్సాహంగా జరిగింది. ఈ స్ఫూర్తిని రేపటి సింగపూర్ మీటింగ్‌కి తీసుకెళ్తున్నానని ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు
ఈ కార్యక్రమంలో వైయస్సార్ న్యూజిలాండ్ కన్వీనర్ బుజ్జిబాబు, కో-కన్వీనర్లైన ఆనంద్ ఎద్దుల, సమంత్ దేగాపూడి నేతృత్వం వహించారు. అలానే కృష్ణారెడ్డి, గోవర్ధన్ మల్లెల, బాలవేణు బీరం, జగదీశ్వరరెడ్డి, రఘునాథరెడ్డి తదితర సీనియర్ వైఎస్సార్సీపీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోహితారెడ్డి తో వైయస్సార్సీపీ రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డి నిశ్చితార్థం



కూడేరు, మే 17 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే , వైయస్సార్సీపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై . విశ్వేశ్వర రెడ్డి తనయుడు ఉరవకొండ నియోజకవర్గం వైయస్సార్సీపీ రాష్ట్ర యువ నేత ప్రణయ్ రెడ్డి నిశ్చితార్థం ప్రొద్దుటూరు కు చెందిన వైయస్ఆర్సీపీ నేత బుసన్న గారి నీలకంఠారెడ్డి కుమార్తె రోహిత రెడ్డితో శనివారం రోజున పొద్దుటూరులో వైభవంగా నిశ్చితార్థ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాప్తాడులో మహిళా దారుణ హత్య



రాప్తాడు, మే17 (అనంత ప్రభ)
రాప్తాడు మండలం లింగంపల్లి క్రాస్ సమీపంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన ముత్యాలమ్మ దారుణ హత్యకు గురైంది. భూ తగాదాల విషయంలో ఈ హత్య జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. రాప్తాడు సమీపంలోని గంగలకుంట కు చెందిన పొలం విషయంలో ఇరు వర్గాలు ఘర్షణ పడ్డం తో ముత్యాలమ్మ ప్రాణాలు కోల్పోగా భర్త నారాయణరెడ్డి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి తీవ్ర విషయం గా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చాబాల గ్రామపంచాయతీలో "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమం



ఊరవకొండ, మే 17 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం చాబాల గ్రామపంచాయ-ంతీలో "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమం పై గ్రామసభ గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకొని ప్రతి గ్రామం పచ్చదనం పరిశుభ్రతతో ఆహ్లాదకరమైన ఆరోగ్యంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచనలు తెలియజేశారు. ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ద్వారా వర్మి కంపోస్ట్ ఎరువును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. క్లాప్ మిత్ర ద్వారా ఇంటింటి చెత్తను ఎస్ డబ్ల్యూ షెడ్యూల్లోకి వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వీఆర్వో సురేంద్ర, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కళ్యాణి, మహిళా పోలీస్ అరుణ, ఆశా కార్యకర్తలు మల్లికా, లింగమ్మ షెడ్ గార్డ్ రాజశ-ేఖర్, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. తిరంగా యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మే 17 (అనంత ప్రభ)
ఆపరేషన్ సిందూర్ దిగ్విజయంగా పూర్తి చేసిన త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా అనంతపురం పట్టణంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ లో జిల్లా అధికారులు,మాజీ సైనికులు,ఎన్సిసి , ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు,యువత,ప్రజా ప్రతినిధులు, సింగనమల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,తదితరులతో కలిసి పాల్గొన్న శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ . కన్వీనర్ ఆదినారాయణ,లాయర్ ఈశ్వర్ రెడ్డి,చిదంబరదొర, మాసూలు చంద్రమోహన్, చిదానంద నాయుడు ,పసుపుల శ్రీరామ రెడ్డి గుర్రం లక్ష్మీనారాయణ, జిసి బాబు, కొట్టాలసురేష్, చెన్నయ్య బ్రహ్మయ్య,వలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు,